మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక — ఇది జనం గొంతుక

6.2.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 288 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## ఆర్‌సీబీ అద్వితీయం



7

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

## ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది

- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బీఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు



**జనతా న్యూస్, కరీంనగర్ :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ

మిగతా 2 లో



## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా
# దేశం పరుగులు

### రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్

- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనుల... నినాదాలు.. చివరకు వాకౌట్

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి.

4

# తెలంగాణను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

- కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం
- కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం
- గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి
- రామడుగులో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్
- కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన



కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు.2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు. మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు.




## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

### యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు.


4

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో
# బానిస ప్రభుత్వాలు



3

పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



అమెరికా సుంకాల తగ్గింపు..
## వారంలో అమల్లోకి!

- అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై నాలుగైదు రోజుల్లో సంయుక్త ప్రకటన
- మార్చి మధ్య నాటికి చట్టబద్ధ ఒప్పందం
- వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

.. వివరాలు 4లో



## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం

.. వివరాలు 4లో

# తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

### పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు
### సిరిసిల్ల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు.



3

## గ్రూప్-1 ఉద్యోగులకు
# ఊరట

నియామకాలు సక్రమమేనంటూ గ్రీన్ సిగ్నల్



2

## కేసీఆర్‌పై విషం కక్కుతున్న
# సీఎం రేవంత్

బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు
మాజీమంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శ

2

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026


# గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

## నియామకాలు సక్రమమేనంటూ గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ :** గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

### అభ్యర్థులకు సిఎం అభినందన

గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# పోగొట్టుకున్న బ్యాగ్‌ను దొరకబట్టిన పోలీసులు

## పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ

**హైదరాబాద్ :** కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు. ఇదే విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

## అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

**కడప :** రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం

## తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్

**ములుగు :** మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు. ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

మొదటి పేజీ తరువాయి

అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్‌ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ. 20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్‌ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్‌ఎస్ రంకెలేస్తోంది. బీఆర్‌ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్‌ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్దిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

**కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం**
**కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం**
**గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి**
**రామడుగులోఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు**
**కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం అని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులోఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రు. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన- ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని అన్నారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం అన్నారు. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లోమోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి? రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ అని సిఎం అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం. చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం. వరి వేస్తే ఉరి అనిమీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది. వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు. మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. రా ష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

## ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం :** సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై విషం కక్కుతున్న సీఎం రేవంత్

## బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు

## మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ



**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్-ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఇప్పటికే మోసపోయాం.. మళ్లీమళ్లీ మోసపోవద్దు

## సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

## రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి

## బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పిలుపు



**సూర్యాపేట :** మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వ్లలెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్ధంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్యం÷-ర తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్ఎస్ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయిండ్రని అన్నారు.

# తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

## పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

## సిరిసిల్ల ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5 :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్ల ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది..? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్దాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలి. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అది మంచా, చెడా అన్న

విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

## పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరిగింది శూన్యం

## మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన

## మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా

## రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

## తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్

## కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం

**హుస్నాబాద్,ఫిబ్రవరి5 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

## ప్రచారంలో హామీలు గుప్పించిన బండి



**కరీంనగర్,ఫిబ్రవరి5 :** మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం దిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# అమెరికా సుంకాల తగ్గింపు.. వారంలో అమల్లోకి!

## అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై నాలుగైదు రోజుల్లో సంయుక్త ప్రకటన

## మార్చి మధ్య నాటికి చట్టబద్ధ ఒప్పందం

## వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి



**న్యూఢిల్లీ:** భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలిదశ సిద్ధమైందని.. దీనిపై నాలుగైదు రోజుల్లో సంతకాలు జరిగి, సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. తర్వాతి ఒకటి రెండు రోజుల్లోనే (సుమారు వారం రోజుల్లో) భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాల తగ్గింపు అమల్లోకి వస్తుందని తెలిపారు. చట్టబద్ధ ఒప్పందాన్ని సిద్ధం చేయడానికి నెలా, నెలన్నర రోజులు పట్టవచ్చని.. మార్చి మధ్య నాటికి దానిపై సంతకాలు పూర్తయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత అమెరికా ఉత్పత్తులపై భారత్‌లో సుంకాల తగ్గింపు అమల్లోకి వస్తుందని తెలిపారు. చట్టబద్ధ ఒప్పందం తర్వాత భారత్‌కు మరిన్ని మినహాయింపులు దక్కుతాయని, అందువల్ల ఒప్పందం ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. అమెరికా నుంచి రూ.45 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల) దిగుమతులకు అంగీకరించిన అంశంపై పీయూష్ గోయల్ స్పందిస్తూ.. "వేగంగా వృద్ధి చెందుతున్న భారత్‌కు భారీగా చమురు, డేటా సెంటర్లు, సమాచార రంగ పరికరాలు అవసరం. దానికి అదనంగా మన దేశానికి అవసరమైన విమానాల కోసం ఇప్పటికే చేసిన, ఇకపై చేయబోయే ఆర్డర్ల విలువే రూ.7.2 లక్షల కోట్ల (80 బిలియన్ డాలర్లు)కుపైగా ఉంటుంది. ఇక పాతవాటికి అవసరమైన ఇంజన్లు, విడిభాగాల ఖర్చును కలిపితే ఇది రూ.9లక్షల కోట్లు (100 బిలియన్లు) దాటుతుంది. భారత్ డేటా సెంటర్ల ఏర్పాటుకు ట్యాక్స్ హాలిడే ఇచ్చింది. దీనితో రూ.9 లక్షల కోట్ల నుంచి రూ.13.5 లక్షల కోట్ల మేర డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు వస్తే.. వాటికి సంబంధించిన పరికరాలను అమెరికా నుంచే దిగుమతి చేసుకుంటాం. ఇలాంటివన్నీ లెక్కిస్తే రూ.45 లక్షల కోట్ల దిగుమతులు పెద్ద విషయమేమీ కాదు.." అని పేర్కొన్నారు. అమెరికాలో భారత్ పెట్టుబడులు పెట్టాలన్న అంశమేదీ వాణిజ్య ఒప్పందంలో లేదని స్పష్టం చేశారు. ఇక వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ మాట్లాడుతూ.. అమెరికాలో కేవలం ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేస్తే చాలు సుంకాల్లో మార్పులు అమల్లోకి వస్తాయని.. కానీ భారత్ చట్టాల ప్రకారం సన్నిహిత మిత్రదేశం (మోస్ట్ ఫేవర్డ్ నేషన్) హోదా కల్పించి, పూర్తిస్థాయి చట్టబద్ధ ఒప్పందంపై సంతకాలు జరిగితేనే సుంకా ల్లో మార్పు చేయవచ్చని తెలిపారు. ఈ కారణంగానే అమెరికా సుంకాల తగ్గింపు త్వరగా అమలవుతుందని.. భారత సుంకాల తగ్గింపు కోసం సమయం పడుతుందని, దీనిని ఒప్పందంలో చేర్చామని ఆయన వివరించారు.

# మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

### పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం




**షిల్లాంగ్:** మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు(ఇల్గూ÷నీబతినీని) సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఔఉ÷) నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

# బీజాపూర్ జిల్లా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ మృతి

**రాయపూర్ :** ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ జిల్లా తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ప్లటూన్-30 కమాండర్ ఉదమ్ సింగ్ మృతి చెందినట్లు ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం నుంచి భద్రత బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. డీఆర్‌జీ (డిస్టిక్ రిజర్వ్ గార్డు) సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. పెద్దగెల్లూరు అడవిలో మావోయిస్టులు ఉన్నారని విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో బలగాలు ఆ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలకు మధ్య కాల్పులు జరిగాయి. అయితే ఘటనాస్థలి నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్‌తో పాటు పలు ఆయుధసామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

**రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్**
**ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది**
**9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం**
**ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు**
**దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు**
**మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం**
**కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు.. ఓట్ బ్యాంక్ రాజకీయాలు**
**రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ**
**విపక్షాల నిరసనల... నినాదాలు.. చివరకు వాకౌట్**



**న్యూఢిల్లీ:** వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.

తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ది పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

### యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా




**న్యూఢిల్లీ:** ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఢిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమీషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమీషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందింనట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

# గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

**సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**
**ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తుల్లో ÷ర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆర్‌సీబీ అద్వితీయం

ఫైనల్‌లో ఢిల్లీపై ఘనవిజయం
క్యాపిటల్స్‌కు నాలుగో సారీ
మంధాన, వోల్ మెరుపులు



వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ టైటిల్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కైవసం చేసుకుంది. 2024లో విజేతగా నిలిచినా నిరుడు దారుణ ప్రదర్శనతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ఆ జట్టు.. ఈసారి మాత్రం పట్టు విడువలేదు. ఆరంభం నుంచే చాంపియన్ ఆటతో ఆకట్టుకున్న ఆర్‌సీబీ.. ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చి టోర్నీలో రెండో టైటిల్‌ను దక్కించుకుంది. వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి అందరికంటే ముందే ఫైనల్‌కు చేరిన బెంగళూరు.. అంతిమ పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో రెచ్చిపోయింది. ఢిల్లీ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు జార్జియా వోల్ మెరుపులతో ఆ జట్టు.. రెండు బంతులుండగానే ఊదేసింది. ఇక వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరి ఈసారైనా కప్పు కలను నెరవేర్చుకోవాలనుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాలుగో 'సారీ' నిరాశే ఎదురైంది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్ టైటిల్‌ను మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కైవసం చేసుకుంది. గురువారం వడోదరలో జరిగిన ఫైనల్‌లో ఆ జట్టు.. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఈ టోర్నీలో రెండో టైటిల్‌ను ఎగురేసుకుపోయింది. వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరిన ఢిల్లీకి ఈసారీ భంగపాటు తప్పలేదు. క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల ఛేదనను బెంగళూరు.. 19.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (41 బంతుల్లో 87, 12 ఫోర్లు, 3 సిక్స్‌లు), జార్జియా వోల్ (54 బంతుల్లో 79, 14 ఫోర్లు) రెండో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. బ్యాటర్లంతా సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి 203 పరుగుల భారీ స్కోరుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 57, 8 ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా లారా వోల్వార్ట్ (25 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), చినెల్లె హెన్రీ (15 బంతుల్లో 35లి, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు.

### మంధాన, వోల్ మెరుపులు

భారీ లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లో 9 పరుగుల వద్దే ప్రమాదకర గ్రేస్ హారీస్ (9) వికెట్‌ను కోల్పోయినా బెంగళూరు వెనక్కి తగ్గలేదు. వోల్‌తో కలిసి మంధాన ధనాధన్ ఆటతో రెచ్చిపోయింది. ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా దంచడంతో పవర్ ప్లే ముగిసేసరికి బెంగళూరు 59/1 స్కోరు చేసింది. క్రీజులో కుదురుకున్నాక ఈ ద్వయం ఆ తర్వాత మరింత జోరు పెంచింది. నందని, శ్రీ చరణి వరుస ఓవర్లలో స్మృతి సిక్స్‌లు కొట్టింది. ఇదే క్రమంలో 37 బంతుల్లో వోల్, 23 బంతుల్లో మంధాన అర్ధ శతకాలు పూర్తయ్యాయి. ఇన్నింగ్స్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాక ఈ జోడీ ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా బాదడంతో బెంగళూరు లక్ష్యానికి చేరువైంది. గెలుపు దిశగా సాగుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మిన్ను మణి 17వ ఓవర్లో వోల్‌ను ఔట్ చేయడంతో 165 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వోల్ నిష్క్రమించినా అప్పటికే ఆర్‌సీబీ విజయం ఖాయమైంది. స్వల్ప వ్యవధిలో రిచా ఘోష్ (6), మంధాన నిష్క్రమించినా రాధా (12లి), క్లెర్ (7లి) లాంఛనాన్ని పూర్తిచేశారు.

### బాధ్యతగా బాదినా..

బెంగళూరు ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీ ఇన్నింగ్స్ నెమ్మదిగానే మొదలైంది. లారెన్ బెల్ కట్టడి చేయడం (4-0-19-0)తో ఆ జట్టు 3 ఓవర్లకు 9 రన్స్ మాత్రమే చేయగలిగింది. కానీ ఆ తర్వాతే ఢిల్లీ బ్యాటర్లు బాదుడుకు శ్రీకారం చుట్టారు. షెఫాలీ వర్మ (20) మినహా క్రీజులోకి వచ్చినవారంతా తమవంతు తలో చేయి వేయడంతో డబ్ల్యూపీఎల్ ఫైనల్ చరిత్రలోనే క్యాపిటల్స్ భారీ స్కోరు చేయగలిగింది. సయాలి 4వ ఓవర్లో లిజెల్లె లీ (30 బంతుల్లో 37, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రెండు సిక్స్‌లు బాదింది. శ్రేయాంక ఓవర్లోనూ ఆమె 4, 4, 6 దంచడంతో ఢిల్లీ స్కోరు వేగం పుంజుకుంది. లీ స్థానంలో వచ్చిన జెమీమా.. బెంగళూరు బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటంతో 11 ఓవర్లకు ఆ జట్టు స్కోరు వంద పరుగుల మార్కును దాటేసింది. శ్రేయాంక 12వ ఓవర్లో మూడు బౌండరీలు కొట్టిన ఢిల్లీ సారథికి వోల్వార్ట్ అద్భుత సహకారం అందించింది. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన జెమీమాను క్లెర్క్ 16వ ఓవర్లో పెవిలియన్‌కు పంపింది. ఆఖర్లో హెన్రీ.. నాలుగు బౌండరీలు, రెండు సిక్సర్లతో అలరించింది.

### సంక్షిప్త స్కోర్లు

ఢిల్లీ: 20 ఓవర్లకు 203/4 (జెమీమా 57, లారా 44, అరుంధతి 1/40, సయాలి 1/46);


బెంగళూరు: 19.4 ఓవర్లకు 204/4(స్మృతి 87, వోల్ 79, హెన్రీ 2/34, మణి 1/19)




# నేడే ఫైనల్ పోరు

ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు.. నేడు ఇంగ్లండ్‌తో జరుగబోయే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇరుజట్లూ టోర్నీలో అపజయమన్నదే లేకుండా ఫైనల్ చేరి టైటిల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఈ టోర్నీలో భారత్ ఇప్పటికే 5 టైటిల్స్ గెలిచి ఆరో కప్పుపై కన్నేసింది. ఇంగ్లండ్‌కు మాత్రం 1998 తర్వాత మళ్లీ ట్రోఫీ దక్కలేదు. ఈసారి ఎలాగైనా 28 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని ఆ జట్టు బరిలోకి దిగుతున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించొచ్చు.

# తీవ్రంగా గాయపడ్డ బెన్ స్టోక్స్



ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో బాల్ తగలడంతో తన ముఖానికి గాయమైందని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోను షేర్ చేశాడు. అందులో బెన్ స్టోక్స్ కన్ను బాగా వాచిపోవడంతో పాటు పెదవి, ముక్కుకు గాయమైనట్లు కనిపిస్తోంది. ఈ ఫొటోకు స్టోక్స్ 'బంతి పరిస్థితి ఎలా ఉందో మీరు చూడాలి'అని నవ్వుతూ ఉన్న ఎమోజీతో క్యాప్షన్‌గా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మీడియా కథనాల ప్రకారం.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టోక్స్‌కు ఈ గాయం కాలేదని తెలుస్తోంది. తన సహచర ఆటగాళ్లతో పక్కన నిలబడి ఉన్న సమయంలో ఆకస్మాత్తు వచ్చిన బంతిని స్టోక్స్ గమనించలేదని, అది నేరుగా అతని ముఖం కుడి వైపున బలంగా తాకినట్లు సమాచారం. స్టోక్స్ ఇప్పటికే యాషెస్ సిరీస్‌లో అయిన గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టోక్స్.. కేవలం టెస్ట్ ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ గాయం నుంచి స్టోక్స్ త్వరగా కోలుకోవాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. యాషెస్ సిరీస్‌లో ఎదురైన ఘోర పరాజయం (4-1) తర్వాత బెన్ స్టోక్స్ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జట్టు ప్రదర్శన ఇంత దారుణంగా ఉన్నా, తన ఆటగాళ్లను స్టోక్స్ వెనుకేసుకురావడంపై దిగ్గజ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'జోష్ టంగ్, బ్రైడన్ కార్సేలు నిలకడగా బౌలింగ్ చేశారని స్టోక్స్ మెచ్చుకోవడం చూస్తుంటే నాకు రాయ్ కీన్ (ఫుట్‌బాల్ దిగ్గజం) గుర్తొచ్చాడు. రోజంతా జట్టు కోసం కష్టపడటం అనేది ఒక ఆటగాడి బాధ్యత. అలా చేయలేనప్పుడు మీరు తప్పు క్రీడను ఎంచుకున్నట్లే' అని ఘాటుగా విమర్శించారు. యాషెస్ ఐదో టెస్ట్ తర్వాత స్టోక్స్ తన జట్టుకు అండగా మాట్లాడాడు. 'మా ప్రయత్నాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. కేవలం వ్యూహాలను అమలు చేయడంలో విఫలమవ్వడం వల్లే ఓడిపోయాం. ఈ పర్యటనలో మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. అది మాకు భారీ నష్టాన్ని చేకూర్చింది. కానీ జట్టు నిబద్ధతను, శక్తిని నేను తప్పుబట్టలేను. మేము బాగా ఆడలేదని మాకు తెలుసు, ఆ బాధ్యతను మేము స్వీకరిస్తాం. అయితే ఆటగాళ్ల చిత్తశుద్ధిని ఎవరూ శంకించకూడదు.'అని స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా అతను నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హరారేలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఐసీసీ పురుషుల అండర్-19 ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో భారతదేశం తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. 33 బంతుల్లో 68 పరుగుల ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సిక్సర్లు బాదాడు. సూర్యవంశీ నాలుగు సిక్సర్లతో అండర్-19 ప్రపంచ కప్‌లో అతని మొత్తం 15 సిక్సర్లు బాదారు, సంజు సామ్‌సన్ 13 గౌరవ్ ధీమాన్ 12 సిక్సర్ల రికార్డు కంటే మూడు ఎక్కువ. భారతదేశం సెమీఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 014 టీ20 ప్రపంచ కప్‌లో సంజు సామ్‌సన్ భారతదేశం తరపున ఆరు మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టగా, ధీమాన్ రెండు ఎడిషన్‌లలో (2004, 2006) 13 మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, అండర్-19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన సామ్ సన్ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో భారత జట్టు తరపున అత్యధిక సిక్సర్లు బాదిన మాజీ రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు న్యూజిలాండ్‌కు చెందిన ఫిన్ అలెన్, దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రూయిస్ పేరిట ఉంది. అలెన్ రెండు ఎడిషన్లలో (2016, 2018) న్యూజిలాండ్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 సిక్సర్లు బాదగా, 2022 ఎడిషన్‌లో బ్రూయిస్ 18 సిక్సర్లు బాదాడు. ఫైనల్‌లో వైభవ్ అలెన్ రికార్డును బద్దలు కొట్టగలడు. అతనికి ఇప్పుడు నాలుగు సిక్సర్లు అవసరం. ఐసిసి పురుషుల అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు బ్రూయిస్ పేరుపై ఉంది. 2022 అండర్-19 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా తరపున ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఆరు మ్యాచ్‌ల్లో 18 సిక్సర్లు కొట్టాడు. బుధవారం 311 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సూర్యవంశీకి బ్లూ జట్టు 50 పరుగుల మార్కును దాటడానికి కేవలం 24 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. అతను ఆరోన్ జార్జ్‌తో కలిసి 9.3 ఓవర్లలో మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించాడు.





# పాక్‌తో ఆడటానికి నో చెప్పలేదు.. వారే నో చెప్పారు

## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లెయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రధాన షెహబాబ్ షరీఫ్ తెలిపారు. దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదన్నాడు. ఐసీసీనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి తాము కట్టుబడి ఉంటామన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదు

## భారత్‌తో మ్యాచ్ బహిష్కరణపై పాక్ ప్రధాని



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌లో ఆడబోమని పాక్ ఇప్పటికే స్పష్టం చేసింది. టోర్నీలోని మిగతా మ్యాచ్‌లు ఆడతామని, ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు దాయాది దేశం ప్రకటించింది. అయితే తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్?తో తాము మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్?లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. అంతకుముందు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఎలాంటి కారణం చెప్పకుండా భారత్?తో జరిగే మ్యాచ్?లో తమ జట్టు మైదానంలోకి దిగదు అని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్? వేదికగా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగే గ్రూప్-దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయించిందని తెలిపింది. ఈ ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'ఎంపికచేసుకుని మ్యాచ్‌లు ఆడటం గ్లోబల్ టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధం. అన్ని అర్హత పొందిన జట్లు షెడ్యూల్ ప్రకారం ఆడాల్సిందే. ఇది క్రికెట్ సమగ్రత, న్యాయం, పోటీ తత్వాన్ని దెబ్బతీస్తుంది. జాతీయ విధాన విషయాలలో ప్రభుత్వాల పాత్రలను ఐసిసి గౌరవిస్తుంది. అయినప్పటికీ ఈ నిర్ణయం ప్రపంచ క్రీడకు లేదా పాకిస్థాన్?లోని లక్షలాది మంది అభిమానుల సంక్షేమానికి అనుకూలంగా లేదు. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన సొంత దేశంలో క్రికెట్‌కు ఉన్న ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఐసిసి ఆశిస్తోంది. ఎందుకంటే ఇది ప్రపంచ క్రికెట్ పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పీసీబీ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నాం' అని ఐసీసీ పేర్కొంది. భద్రతా కారణాలంటూ భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. భారత్?లో భారత్?లో జరగాల్సి ఉన్న తమ మ్యాచ్?ల ?వేదిక మార్చాలని కోరింది. అయితే దీనిని ఐసీసీ తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే బంగ్లాదేశ్? జట్టు భారత్?లో మ్యాచ్?లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఐసీసీ స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా తీసుకుంది. వరల్డ్ కప్ చరిత్రలో జట్లు ఆడటానికి నిరాకరించడం ఇది మొదటిసారి కాదు. 1996లో భద్రతా కారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్ట్?ఇండీస్ జట్లు శ్రీలంకలో ఆడేందుకు నో చెప్పాయి. 2003లో ఇంగ్లాండ్ జింబాబ్వేతో, న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించాయి. ఆ సమయాల్లో కూడా ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రత్యర్థి జట్లకే పాయింట్లు కేటాయించారు. ఇటీవల జింబాబ్వే, న్యూజిలాండ్ అండర్ 19 జట్లు కూడా ఇదే తరహాలో తప్పుకున్నప్పుడు ఐసీసీ కఠినంగానే వ్యవహరించింది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రసారదారులకు, స్పాన్సర్లకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. 2012 నుండి ఐసీసీ కావాలనే ఈ రెండు జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచుతూ వస్తోంది. ఇప్పుడు పాక్ బహిష్కరణ వల్ల కేవలం పాయింట్లే కాకుండా క్రికెట్ ప్రపంచానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. పరుగులు, వికెట్లతో తేలాల్సిన ఈ మ్యాచ్ ఇప్పుడు నిబంధనల పుస్తకాలతో ముగియనుండటం క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది. ఇక పాక్ తీసుకున్న ఈ రిస్క్ ఆ జట్టు భవిష్యత్తును ప్రమాదంలో పడేలా ఉంది. మరి ఐసీసీ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.



## బన్సాలీ మూవీ.. దో దీవానే షెహర్ మే'

బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్ధాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'దో దీవానే షెహర్ మే'. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్ధాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యవార్ తెరకెక్కించాడు. తెలుగులో 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.

## మరో జన్మంటూ ఉంటే.. దర్శకుడిగా పుట్టను : గుణశేఖర్



బలమైన కథలు, భారీ సెట్స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. 'బాల రామాయణం' 'చూడాలని ఉంది', 'ఒక్కడు'లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో 'యుఫోరియా' ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా 'మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను' అని ఇటీవల వ్యాఖ్యానించారు. 'డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన మీరు అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?' అని గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు. ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా తృప్తి ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తృప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను' అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో 'యుఫోరియా' టీమ్ పంచుకున్న విశేషాలివీ.. హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.

## నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ 'ది రాజాసాబ్' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.



## త్రిప్తి దిమ్రీ ఆరెంజ్ లుక్ కిల్లింగ్

'యానిమల్' ఫేం త్రిప్తి దిమ్రీ తన సోషల్ మీడియా పోస్ట్‌లతో రెగ్యులర్‌గా ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఈ బోలిల్డ్ బ్యూటీ ఎంచుకునే దుస్తులు, స్టైలింగ్ చాలా మోడ్రన్‌గా, అదే సమయంలో క్లాసీగా ఉంటాయి. ఆమె తన లుక్స్‌తో నేటి జెన్ జెడ్ యువతను ఆకర్షించంలో ఎప్పుడూ విఫలం కాలేదు. త్రిప్తి ఫ్యాషన్ సెన్స్ చాలా సహజంగా ఉండటమే తన ప్రత్యేకత. త్రిప్తి మరోసారి ఆరెంజ్ లుక్ లో అదరగొట్టింది. నేటి జెన్ జెడ్ లో తనదైన యూనిక్ లుక్ తో దూసుకుపోయే సత్తా ఉందని నిరూపిస్తోంది. ఓవైపు ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే, మరోవైపు తనలోని బోలిల్డ్ యాంగిల్ ని ఎలివేట్ చేసేందుకు త్రిప్తి వెనకాడదు. ఇది నేటితరాన్ని విపరీతంగా ఆకర్షిస్తుంది. తాజాగా ఆరెంజ్ లెహంగాలో త్రిప్తి అందచందాలు సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తున్నాయి. అయితే త్రిప్తీకి కెరీర్ పరంగా ఇంత హైప్ ఎందుకు? అంటే, నిజానికి త్రిప్తి చాలా కాలంగా పరిశ్రమలో ఉన్నారు. లైలా మజ్ను, బుల్బుల్, ఖాలా వంటి సినిమాల్లో తన అద్భుతమైన నటప్రదర్శనతో కట్టి పడేసింది. కానీ అప్పట్లో ఈ బ్యూటీకి రావలసినంత గుర్తింపు రాలేదు. కానీ యానిమల్ తన లైఫ్ గేమ్ ఛేంజర్ గా మారింది. ఈ సినిమాలో జోయా పాత్రతో త్రిప్తి మెరుపులు మెరిపించింది. ఆ పాత్రలోని బోలినెస్, యూనిక్ ఎమోషన్స్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ఆ తర్వాత నేషనల్ క్రష్ గా యువహృదయాలను కొల్లగొడుతోంది. బ్యాడ్ న్యూజ్ అనే బోల్డ్ చిత్రంలోను త్రిప్తి టూ గ్లామరస్ పాత్రతో మెప్పించింది. యానిమల్ సీక్వెల్ యానిమల్ పార్క్‌లో త్రిప్తి పాత్ర ఉంటుందా? అంటే.. యానిమల్ పార్క్‌లో త్రిప్తి దిమ్రీ పాత్ర కచ్చితంగా ఉంటుందా? అంటే ఇంకా చెప్పలేం. మొదటి భాగం చివరలో ఆమె పాత్ర గురించి ఒక చిన్న సస్పెన్స్ మిగిల్చారు. రణ్‌విజయ్ (రణబీర్ కపూర్)- అజీజ్ మధ్య జరిగే ఘర్షణలో ఆమె పాత్ర ఎంట్రీ ఉంటుందా? అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. సందీప్ వంగా రూపొందిస్తున్న 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా ఎంపికవ్వడం బిగ్ జాక్ పాట్ అని చెప్పాలి. ఇది కేవలం గ్లామర్ పాత్రే కాకుండా కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రగా ఉంటుందని టాక్. సందీప్ వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రలు కూడా చాలా బలంగా ఉంటాయి.. కాబట్టి మరోసారి త్రిప్తి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు.



## అట్లీ, అల్లు అర్జున్ మూవీ

### రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.

# శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?: బండి సంజయ్

**కరీంనగర్‌కు నిధులపై వివరాలు వెల్లడించాలని డిమాండ్**

**కాంగ్రెస్ పాలనలో నగరానికి నిధులు లేవని విమర్శ**

**మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు**



కరీంనగర్, జనతా న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు తగిన నిధులు అందలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్‌కు భారీగా నిధులు విడుదల చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్లయితే, వాటి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని బొమ్మకల్ ప్రాంతంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి పేరుతో ప్రకటిస్తున్న నిధులపై స్పష్టత ఇవ్వాలని, రెండేళ్లలో ఎంత నిధులు విడుదలయ్యాయి, ఏయే పనులకు ఖర్చు చేశారో వివరాలు వెల్లడించాలని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి తాను నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. తాగునీటి అవసరాల కోసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం కేంద్రం నుంచి పలు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. తాను తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన పనుల వివరాలను బుక్‌లెట్ రూపంలో ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కేంద్రం నుంచి నిధులు మంజూరైనా, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నగర అభివృద్ధికి సంబంధించి ప్రకటించిన పథకాల అమలు, నిధుల వినియోగంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం పన్నులు, సేవా ఛార్జీల పెంపు జరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలి




కరీంనగర్, జనతా న్యూస్: నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోటీ అభ్యర్థులు పూర్తిగా సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, వ్యయ పరిశీలకులు మనోహర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ రెవెన్యూ గార్డెన్‌లో గురువారం 2వ సాధారణ పురపాలక సంస్థ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ), ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 66 డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, ఖర్చుల పరిమితులపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, అభ్యర్థులు ప్రజాస్వామ్యబద్ధంగా, ఎన్నికల సంఘం విధించిన పరిమితులకు లోబడి ప్రచారం చేయాలని సూచించారు. కుల, మత, వర్గాలను రెచ్చగొట్టే ప్రచారాలు చేయరాదని, ఇతర అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని దూషించేలా ప్రచారం చేయడం నేరమని స్పష్టం చేశారు. దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రచారాలు, సమావేశాలు నిషేధమని తెలిపారు. లా అండ్ ఆర్డర్‌కు భంగం కలగకుండా ప్రచారం నిర్వహించాలని సూచించారు. వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో పోటీ చేసే అభ్యర్థి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిపారు. ఖర్చులన్నీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారానే జరగాలని, ప్రతి ఖర్చు వివరాన్ని ఎన్నికల అనంతరం 45 రోజుల్లోగా ఎన్నికల సంఘానికి సమర్పించి ఆడిట్ చేయించుకోవాలని సూచించారు. ఆడిట్ చేయించని పక్షంలో అనర్హత ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రూ.50 వేలకంటే ఎక్కువ నగదును ఎవరూ తీసుకెళ్లరాదని, అభ్యర్థి లేదా వారి అనుచరుల వద్ద రూ.10 వేలకంటే ఎక్కువ నగదు ఉండకూడదని తెలిపారు. ప్రచార ర్యాలీలు, వాహనాలు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్ వంటి ప్రతి ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 477 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 11న జరిగే పోలింగ్‌కు అవసరమైన విద్యుత్, లైటింగ్, ఫర్నిచర్, ర్యాంపులు, తాగునీరు, టెంట్లు వంటి అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 10న ఎస్ఆర్ఆర్ కళాశాలలో పోలింగ్ సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్స్‌ల భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తిచేస్తామని తెలిపారు. ప్రచార ర్యాలీలు, ప్రచార రథాల అనుమతుల కోసం నగరపాలక సంస్థలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించి కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నియమావళి అమల్లో ఉంటుందని, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటరమణ, డీసీపీ బషిరుద్దీన్, సీఐలు తిరుమల్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, పోటీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# అలుగునూరును అభివృద్ధి చేస్తాం

**బీజేపీకి ఒక అవకాశం ఇవ్వండి: బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్, జనతా న్యూస్: అలుగునూరు సమగ్ర అభివృద్ధి కోసం బీజేపీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అలుగునూరులో చేపల కాలనీ, తమిళ కాలనీ, వినాయక నగర్ ప్రాంతాల్లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్‌తో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, వరంగల్--హైదరాబాద్ మహానగరాలకు ముఖద్వారంగా ఉన్న అలుగునూరు అభివృద్ధి చెందిందా లేదా వెనుకబాటుకు గురైందా అన్నది ప్రజలు ఆలోచించాలని అన్నారు. అలుగునూరు అభివృద్ధి కోసం ఇప్పటివరకు అధికారంలో ఉన్న పలు పార్టీలూ చిత్తశుద్ధితో పనిచేయలేదని పేర్కొన్నారు. మానేరు డ్యాం సమీపంలో ఉన్నప్పటికీ తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. మోసపూరిత హామీలు ఇచ్చే పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసే బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో 8వ డివిజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలుగునూరు అభివృద్ధి కోసం తాగునీటి సౌకర్యం, పెండింగ్ సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పూర్తి, వీధి దీపాల ఏర్పాటు, స్మశానవాటిక నిర్మాణం, నూతన బస్‌స్టాప్‌లు, సులభ్ కాంప్లెక్స్‌లు, ఆరోగ్య కేంద్రం, ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణం, సీసీ కెమెరాల ఏర్పాటు, ఫిష్ మార్కెట్, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్, నాయకులు సిరిసిల్ల నరసయ్య, వినయ్, చిందం అంజి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఓటర్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రస్తుతం ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. నూతన రెవెన్యూ భవనాన్ని అధికారులతో కలిసి సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం పోలింగ్ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కౌంటర్ల వద్ద వసతి సౌకర్యాల ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన రెండు సెల్ఫీ నమూనా కటౌట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ డ్యూటీ ఆర్డర్ కాపీతో ఫారం--12 కోసం దరఖాస్తు చేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని సూచించారు. ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫారం--12 పొందవచ్చని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

## మహాశివరాత్రి కరపత్రాల ఆవిష్కరణ



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ లోని శ్రీ మృత్యుంజయ మహాదేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రులనుప్రముఖ వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఎల్ ఎండి కాలనీ నీటి పారుదల శాఖ ఉద్యోగుల సమిష్టి తో శివాలయం నిర్మించి 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. ఈనెల 15న మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయంలో ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని, ఐదు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే 18 తేదీన గిరిజా మృత్యుంజయ మహాదేవుల కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. ఈ ఏడాది సాయంత్రం భస్మాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేశ్వరం ప్రాజెక్టు ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ గుప్తా, నీటిపారుదల శాఖ డిఎస్ఈ రాదాకిషన్, ఆలయ కమిటీ చైర్మన్ చల్లా మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి, సంఘం లక్ష్మణరావు, ఆలయ అర్చకులు పురుషోత్తం మిశ్రా, ఇరిగేషన్ ఈఈ సదయ్య, టింగో అధ్యక్షులు గంగారపు రమేష్, ఒంటెల ప్రసాద్, పోలు కిషన్, ఎన్ టి పి ఏ రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కని శ్రీవాణి, కమిటీ సభ్యులు ధన లక్ష్మీ, కరుణ, రాధ, బార్గవి, తో పాటు గిరిజా సుహాసిని మహిళా మండలి సభ్యులు ఉన్నారు.

## 15వ డివిజన్‌లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కంకణాల అనురాధ అనిల్ కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలిసి మద్దతు కోరుతున్నారు. డివిజన్‌లోని కాలనీలు, వీధుల్లో పర్యటించిన అభ్యర్థి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే డివిజన్‌కు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. డివిజన్ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని పార్టీ నాయకులు తెలిపారు.


# రెవెన్యూ రికార్డుల నిర్వహణ పక్కాగా చేయాలి

## కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, జనతా న్యూస్: రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణను సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు, డివిజన్ల వారీగా రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తహసీల్దార్ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ పరిపాలన ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, భూ సమస్యలు ప్రజలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్యలలో ఒకటని పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా అమలు చేసి భూ వివాదాలు తగ్గించేలా పనిచేయాలని చెప్పారు. పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని స్థాయిలలో వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆర్‌ఓఆర్, 1బి తదితర రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం త్వరలో నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, డిఆర్‌ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇకపై గూగుల్ ఏఐ మీకు వచ్చే వ్యాధులను ఇలా చెప్పేస్తుంది..!



జన్యు పరిశోధన రంగంలో మరో కీలక అడుగు ముందుకు పడింది. గూగుల్ డీప్‌మైండ్ శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కృత్రిమ మేధస్సు సాధనం ఆల్ఫా జీనోమ్ ను విడుదల చేసింది. వ్యాధులకు కారణమయ్యే జన్యు మార్పులను గుర్తించడం, కొత్త చికిత్సల అభివృద్ధికి దోహదపడటం ఈ సాధన ప్రధాన లక్ష్యం. ఆల్ఫా జీనోమ్ ఒకేసారి దాదాపు పది లక్షల డీఎన్ఏ అక్షరాలను విశ్లేషించగల సామర్థ్యం కలిగి ఉంది. జన్యు మార్పులు జీన్‌ల పనితీరుపై ఎలా ప్రభావం చూపుతున్నాయి, ఏ కణాల్లో అవి క్రియాశీలకంగా మారుతున్నాయి, ఎంత స్థాయిలో పని చేస్తున్నాయనే అంశాలను ఇది అంచనా వేస్తుంది. హృద్రోగాలు, ఆటో ఇమ్యూన్ సమస్యలు, మానసిక ఆరోగ్య రుగ్మతలు, అనేక రకాల క్యాన్సర్లు వంటి సాధారణ వంశపారంపర్య వ్యాధులు ప్రోటీన్ తయారీ జీన్‌ల మార్పుల వల్ల కాకుండా, జీన్‌ల నియంత్రణలో వచ్చే మార్పుల వల్లే ఏర్పడుతు న్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఏ మార్పు అసలు కారణమో గుర్తించడం ఇప్పటివరకు పెద్ద సవాలుగా మారింది.

### మానవ, ఎలుకల జన్యు డేటాతో శిక్షణ..

ఈ సందర్భంగా డీప్‌మైండ్ పరిశోధకురాలు నటాషా లాటిషేవా మాట్లాడుతూ జీనోమ్ ఎలా పనిచేస్తుందో లోతుగా అర్థం చేసుకోవడానికి, జీవనాన్ని నియంత్రించే జీవ శాస్త్ర కోడ్‌పై పరిశోధనను వేగవంతం చేయడమే మా లక్ష్యం.. అని పేర్కొన్నారు. మనిషి జీనోమ్‌లో దాదాపు మూడు బిలియన్ల డీఎన్ఏ అక్షర జంటలు ఉంటాయి. ఇందులో కేవలం రెండు శాతం మాత్రమే ప్రోటీన్ల తయారీకి నేరుగా ఉపయోగపడతాయి. మిగతా భాగం జీన్‌లు ఎప్పుడు, ఎక్కడ, ఎంత మేరకు పని చేయాలో నియంత్రించే కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలకు అందుబాటులో ఉన్న మానవ, ఎలుకల జన్యు డేటాతో ఆల్ఫా జీనోమ్‌కు శిక్షణ ఇచ్చారు. దీని ద్వారా మెదడు, కాలేయం వంటి వివిధ అవయ వాల్లో జన్యు మార్పులు జీవ ప్రక్రియలపై చూపే ప్రభావాన్ని అంచనా వేయగలుగుతోంది. ఈ సాధనం క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించిన కీలక జన్యు ప్రాంతాలను గుర్తించడంలో ఉపయోగపడు తుందని పరిశోధకులు భావిస్తున్నారు. అలాగే నిర్దిష్ట కణాల్లో మాత్రమే జీన్‌లు క్రియాశీలకంగా మారేలా డీఎన్ఏ క్రమాలను రూపకల్పన చేయడంలో సహాయపడుతూ, జీన్ థెరపీ అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్వతంత్ర నిపుణులు దీనిని జన్యు శాస్త్రంలో ఒక గొప్ప ముందడుగుగా అభివర్ణించినప్పటికీ, ప్రయోగశాల పరీక్షలకు పూర్తిస్థాయి ప్రత్యామ్నాయంగా మారేందుకు ఇంకా మరింత పరిశోధన అవసరమని సూచిస్తున్నారు.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా..

## అయితే మీ కిడ్నీల ఆరోగ్యం దెబ్బ తింటుంది జాగ్రత్త..!



మనం తీసుకునే ఆహారంపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే శరీరంలోని అవయవాలతో సహా మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలోని అవయవాలకు హానిని కలిగిస్తుంది. మనం తీసుకునే ఆహారం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేసి అందులో ఉండే విష పదార్థాలను బటయకు పంపిస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటే మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. మనం తీసుకునే ఆహారాలు కొన్ని మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించడంతో పాటు మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాల సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల ఆరోగ్యానికి హానిని కలిగించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్..

జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. వీటిలో ఉప్పుతో పాటు ప్రిజర్వేటివ్స్ ఉంటాయి. ఇవి మూత్రపిండాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్, ప్యాక్ చేసిన ఆహారాలు, పిజ్జా వంటివి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రోటీన్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. మాంసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల పనితీరు తగ్గుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా తయారవుతుంది. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది. కనుక మాంసాన్ని కూడా తక్కువగా తీసుకోవాలి. అదే విధంగా చక్కెర పానీయాలు, తీపి ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటుంది. తీపి పదార్థాలు రక్తంలో చక్కెరను పెంచుతాయి. రక్తంలో ఎక్కువగా ఉండే చక్కెర స్థాయిలు మూత్రపిండాలకు హానిని కలిగిస్తాయి.

### పండ్లు, కూరగాయలు..

వీటితో పాటు మనలో చాలా మంది సాసేజ్‌లు, బేకన్, ప్యాక్ చేసిన మాంసం, ప్రాసెస్ చేసిన, డీప్ ఫ్రై ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు బీపీ, ఊబకాయం వంటి ఇతర అనారోగ్య సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇవన్నీకూడా మూత్రపిండాల ఆరోగ్యానికి హానికరం. కనుక ఈ ఆహారాలను తీసుకోవడం చాలా వరకు తగ్గించాలని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలకు బదులుగా మూత్రపిండాలకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పండ్లు, కూరగాయలు వంటి వాటిని తీసుకోవాలి. సమతుల్యమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే ప్రయత్నం చేయాలి. రోజూ 8 నుండి 10 గ్లాసుల నీటిని తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. శరీర బరువు అదుపులో ఉంచుకోవాలి. రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులు అదుపులో ఉండేలా జాగ్రత్త వహించాలి. దీని వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడకుండా ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఈ విధంగా సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఏఈ కి వినతి పత్రం




జనత న్యూస్ బెజ్జంకి: కళ్ళే పెల్లిలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ బిగుళ్ల మోహన్ గురువారం విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించినట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శిథిల వ్యవస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు, అలాగే రేపాక రోడ్డులో గల ఎరుకలి వాడ ఇండ్ల వరకు నూతన విద్యుత్తు లైను ఏర్పాటుచేసి ఆ కాలనీవాసుల విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఏఈ కి వినతి పత్రం సమర్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేషి వినీత్, వార్డు సభ్యులు ఒగ్గు కనకయ్య , బుర్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియలో అక్రమ డిమాండ్ ఆరోపణలపై కలెక్టర్‌కు వినతి

కరీంనగర్, జనతా న్యూస్ । ఫిబ్రవరి 5, 2026: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడ్పుల గ్రామానికి చెందిన సోమిరెడ్డి తిరుపతి రెడ్డి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రథమ మెజిస్ట్రేట్‌కు వినతి పత్రం సమర్పించారు. సర్వే నెంబర్లు 507, 508, 509లకు సంబంధించిన భూ సర్వే ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ జరిపించాలని ఆయన కోరారు.

ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, మీ సేవ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసిన అనంతరం సంబంధిత సర్వే నెంబర్లకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించేందుకు మండల సర్వేయర్ పలు తేదీల్లో నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో స్పష్టమైన హద్దులు చూపించకపోవడంతో పై అధికారులను ఆశ్రయించేందుకు అవసరమైన టిప్పన్ ముసాదా కొలతలు, పంచనామ పత్రాలను అందించేందుకు రూ.50,000 కోరినట్లు వినతిలో ఆరోపించారు. ఈ అంశంపై తనకు న్యాయం చేయాలని, సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తిచేసి సంబంధిత పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సోమిరెడ్డి తిరుపతి రెడ్డి అభ్యర్థించారు. ఈ వినతి ప్రతిని దినపత్రికలకు కూడా సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై సంబంధిత శాఖల నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. సంబంధిత అధికారులు పరిశీలన చేపట్టే అవకాశముంది.



తేది: 05-02-2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రథమ మెజిస్ట్రేట్,
రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి.

ఆర్యా!

తమరికి మనవి చేయునది ఏమనగా తహసిల్దార్ ఇల్లంతకుంట మండలము గారి నెం. బి/07/2025-23 తేది: 07-03-2025 లేఖ నకల్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, (ఎస్.ఐ) ఇల్లంతకుంట గారి సి. నెం. 5313/2025 తేది: 11-03-2025 లేఖ నకల్ మరియు తహసిల్దార్ ఇల్లంతకుంట మండలము గారి నెం. బి/07/2025-17 తేది: 11-05-2025 లేఖ నకల్ ఈ మూడు లేఖల నఖల్స్ ఇందు వెంట జతపర్చనైనది తమరు పరిశీలించి వంతడ్పుల గ్రామానికి చెందిన కడారి కనుకయ్య తండ్రి: రాజయ్య గారు వంతడ్పుల గ్రామ శివరులో గల సర్వే నెంబర్లు 598/2, 598/3 ఈ రెండు సర్వే నెంబర్ల నుండి ఉండబడిన నీటి కాలువ ఫీడర్ చానల్‌ను ధ్వంసము చేసి ఆక్రమించుకొని వరి పొలము వేసినది కాకుండా 596, 598/2 ఈ రెండు సర్వే నెంబర్ల ప్రక్కన గల ప్రభుత్వ బంచరాయి భూమిలో నుండి రైతులకు ఉండబడిన త్రోవను ధ్వంసము చేసి ఆక్రమించుకొని వరి పొలము వేసినారు.

కావున తమరు తక్షణమే స్పందించి వంతడ్పుల గ్రామానికి చెందిన కడారి కనుకయ్య తండ్రి: రాజయ్య గారిపైన తమరు చట్టపరమైన కఠిన చర్యలు గైకొనగలరని నేను తమరికి సవినయముగా ప్రార్థించుచున్నాను.

దీని ప్రతిని దినపత్రికలకు
సమర్పించనైనది.

ఇట్లు
తమ విధేయుడు
(సోమిరెడ్డి తిరుపతి రెడ్డి)
తండ్రి: కీ॥శే॥ నర్సింహారెడ్డి
ఇం.నెం. 10-1-75, రాంనగర్,
కరీంనగర్ - 505 001.
సెల్: 9948856054

COLLECTOR OFFICE
05 FEB 2026
RAJANNA SIRICILLA DIST

# కాలువ, ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు వినతి

కరీంనగర్, జనతా న్యూస్ । ఫిబ్రవరి 5, 2026: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడ్పుల గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమి, కాలువ మార్గం ఆక్రమణ జరిగిందని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు సమాచారం. వంతడ్పుల గ్రామానికి చెందిన సోమిరెడ్డి తిరుపతి రెడ్డి ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రథమ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశారు. తన వినతిలో పేర్కొన్న వివరాల ప్రకారం, వంతడ్పుల గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 598/2, 598/3 పరిధిలో ఉన్న నీటి కాలువ ఫీడర్ చానల్‌ను ధ్వంసం చేసి సాగుభూమిగా వినియోగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. అదేవిధంగా సర్వే నెంబర్లు 596, 598/2 సమీపంలోని ప్రభుత్వ బంచరాయి భూమిలో రైతులకు ఉన్న మార్గాన్ని కూడా ఆక్రమించి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించిన తహసిల్దార్ కార్యాలయం మరియు పోలీస్ శాఖ లేఖల నకళ్లు వినతికి జతచేసినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. కాలువ మార్గం మరియు రైతుల రాకపోకలకు ఉన్న దారిని పునరుద్ధరించి, సంబంధిత అంశంపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పరిశీలన చేపట్టే అవకాశం ఉందని తెలిసింది. అధికారుల నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com